RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 311 | బుధవారం | 15 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

## మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు



2

□ లోక్ సభ ఎన్నికలపైనా జోరుగా బెట్టింగ్‌లు
□ బెట్టింగ్‌లలో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నట్టు అంచనా ..



## ఎనికలపై కన్నేసిన

# పందెం రాయుళ్లు

### ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో జోరుగా బెట్టింగ్

విజయవాడ, ప్రభాత సూర్యుడు : ఒక వైపు ఐపీఎల్ బెట్టింగ్ హీట్ కొనసాగుతుండగానే పందెం రాయుళ్లు ఎన్నికలపై కన్నేశారు. లోక్ సభ ఎన్నికలపైనా జోరుగా బెట్టింగ్‌లు జరుగుతున్నట్టు సమాచారం అందుతున్నది. గతంలో కంటే ఈ సారి రాష్ట్రంలో రాజకీయాలు అనూహ్యంగా మారిపోయాయి. రాజకీయ నాయకులు పార్టీలు మారి వేరే చోట్ల నుంచి పోటీ చేస్తున్నారు. కొన్ని చోట్ల మూడు పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ ఉంటే.. మరికొన్ని చోట్ల రెండు పార్టీల మధ్యే టఫ్ ఫైట్ కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ రాయుళ్లు తమ చేతివాటం చూపిస్తున్నారు. లక్షల్లో బెట్టింగ్‌లు పెడుతున్నారు. అభ్యర్థులపై, వారి సాధించే మెజార్టీలపై, మొత్తం పోలింగ్‌లో సదరు అభ్యర్థికి నమోదయ్యే ఓటింగ్ శాతంపై, పార్టీల వారీగానూ బెట్టింగ్‌లు వేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలపై బెట్టింగ్‌లలో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నట్టు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు



2

## మారని హైద్రాబాదీ ఓటర్



2

## కేసీఆర్ కామెడీ పాలిటిక్స్



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ద్యమ సారథిగా, పదేళ్లు తెలంగాణను పాలించిన ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణలో మంచి గుర్తింపు ఉంది. ఇదే సమయంలో కుటుంబ పాలన, అహంకార పూరిత నిర్ణయాలు, మాటలు, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం తాము చేసిందే అభివృద్ధి అనే భావన.. చివరకు కేసీఆర్

2

## డిగ్రీ కోర్సులకు పెరుగుతున్న డిమాండ్



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి కొత్తగా బీఎస్సీ ఆనర్స్ కోర్సు అందుబాటులోకి రానుంది. 2024-25విద్యాసంవత్సరం నుంచే 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు మరికొన్ని ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈ కోర్సులో ప్రవేశాలు పొందిన విద్యార్థులు మూడేళ్ల తర్వాత కూడా ఆపేయవచ్చు.మూడేళ్ల తర్వాత నిలిపివేసిన విద్యార్థులకు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ డిగ్రీ ఇస్తారు. నాలుగేళ్లు పూర్తి చేసిన

2

# హస్తం నేతల లెక్కలు

## గెలుపుపై ధీమాతో కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ, ప్రభాత సూర్యుడు : లోక్‌సభ ఎన్నికల పర్వంలో నాలుగో విడత పోలింగ్ కూడా పూర్తయింది.. ఇప్పటికే మూడు విడతల్లో జరిగినా పోలింగ్ 70 శాతం దాటలేదు. ఈ క్రమంలో 4వ విడతలో 70 శాతం దాటించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఇప్పటికే ఒక అంచనాకు వస్తున్నాయి. ప్రధానంగా ఎన్డీఏ కూటమి తమదే అధికారం అని అంచనా వేస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా గెలుపుపై ధీమాతో ఉంది. ఏ రాష్ట్రం నుంచి ఎన్ని సీట్లు వస్తాయని లెక్కలు వేస్తోంది. ఇప్పటికే జరిగిన మూడు విడతల పోలింగ్తో తమకు 200 సీట్లు ఖాయమయ్యాయని బీజేపీ చెబుతోంది. ఇక కాంగ్రెస్ కూడా వందకుపైగా వస్తాయని అంచనా వేస్తోంది. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పదేళ్లు అధికారంలో ఉన్నందున సహజంగానే ఆ ప్రభుత్వంపై వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఇక అదే సమయంలో ఎన్డీఏ కూటమిలో అధిపత్యం కూటమిలోని కొన్ని పార్టీలకు రుచించడం లేదని భావిస్తోంది. ఎన్నికల తర్వాత ఇలాంటి పార్టీలు కూటమి నుంచి బయటకు వస్తాయని అంచనా వేస్తోంది. అదే జరిగితే తమకు మరింత మద్దతు లభిస్తుందని హస్తం



2

## ఫలితాల టెన్షన్.. నేతల ట్రిప్పులు

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో లోక్సభ ఎన్నికలు ముగిశాయి. అటు ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ ఎన్నికలు కూడా ఎట్టకేలకు పూర్తయ్యాయి. పోటాపోటీగా సాగిన ఎన్నికల సమరం ముగిసినట్లైంది. ఇక ఓట్ల లెక్కింపు కోసం నేతలు 20 రోజులపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. లోక్సభ ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి

2



## 5నెలల పసికందును పీక్కుతిన్న కుక్క..!

ప్రభాత సూర్యుడు : వికారాబాద్ : వికారాబాద్ జిల్లా తాండూర్‌లో విషాదం నెలకొంది. గౌతాపూర్‌లోని నాపరాతి పాలిష్ యూనిట్‌లో దత్తు, లావణ్య అనే దంపతులు కూలీలుగా పని చేస్తున్నారు. అయితే పాలిషింగ్ యూనిట్ యజమాని ఓ పెంపుడు కుక్కను పెంచుకుంటున్నాడు. ఈ కుక్క దత్తు కుమారుడు సాయినాథ్(5 నెలలు)పై దాడి చేసి చంపింది. దాంతో ఆగకుండగ ఆ పసికందును కండ



2

# ఎన్నికలపై కన్నేసిన పందెం రాయుళ్లు

మొదటిపేజీ తరువాయి

వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవడానికి శాయశక్తుల ప్రయత్నించాయి. అసెంబ్లీ ఎన్నికల గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ అదే దూకుడును ప్రదర్శించగా బీజేపీ తమ గ్రాఫ్ మరింత పెంచుకునే ప్రయత్నం చేసింది. బీఆర్ఎస్ చావో రేవో అన్నట్టుగా ప్రచారం చేసింది. దీంతో పలుచోట్ల టఫ్ ఫైట్ ఉన్నది. ఎన్నికల ప్రచారం మొదలు.. సర్వేలు, రాజకీయ వర్గాల నుంచి సూచనలు, పరిచయం ఉన్న అభ్యర్థుల నుంచి సమాచారం సేకరించి అంచనాలు వేసుకుని బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఐపీఎల్ వచ్చాక బెట్టింగ్‌లు పట్టణం నుంచి గ్రామీణ స్థాయికీ పాకింది. ఈ ఎన్నికలపై బెట్టింగ్ కూడా పట్టణాల నుంచి గ్రామాలకూ చేరినట్టు తెలుస్తున్నదిఈ సారి చాలా చోట్ల కాంగ్రెస్, బీజేపీల మధ్యే హోరాహోరీగా పోటీ ఉన్నది. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీజేపీ తన బేస్ పెంచుకుంటున్నది. మరోవైపు కాంగ్రెస్ దూకుడుగా వ్యవహరించింది. వీటితోపాటు.. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మెదక్ వంటి స్థానాల్లో గెలుపోటములను అంత సులువుగా అంచనా వేసే పరిస్థితులు లేవు. ఇలాంటి చోట్ల బెట్టింగ్ జోరుగా సాగుతున్నట్టు తెలుస్తున్నది. అభ్యర్థుల పలుకుబడిని బట్టి కూడా ఆయా స్థానాల్లో బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మెదక్, మహబూబ్‌నగర్ సీట్లపైనా అభ్యర్థులకు రేషియో ఫిక్స్ చేసి జోరుగా బెట్టింగ్




నడుస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ సారి హైదరాబాద్ ఎంపీ సీటు కూడా హాట్ టాపిక్ అయింది. ఈ స్థానంపైనా పందెంరాయుళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నట్టు సమాచారం.. ఫలితాలకు మరో 20 రోజుల సమయం ఉన్నది. జూన్ 4న ఫలితాలు విడుదలయ్యే వరకు బెట్టింగ్ రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అనేట్టుగా ఉన్నారు. ఓటింగ్ సరళి, ఎగ్జిట్ పోల్స్ అంచనాలతోనూ బెట్టింగ్ జోరుగా జరిగే అవకాశాలు ఉన్నాయి. కొంత మంది కలిసి ఆర్గనైజ్‌డ్‌గానూ.. మధ్యవర్తులను పెట్టుకుని మరికొందరు బెట్టింగ్‌లు వేస్తున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యమైన అంశాలను అంచనా కట్టి రేషియోలు ఖరారు చేసి పందెం వేస్తున్నారు. పోలింగ్‌కు రిజల్ట్‌కు ఎక్కువ గ్యాప్ ఉండటంతో కొంత కమిషన్ ఇచ్చి మధ్యవర్తులను ఏర్పాటు చేసుకుంటున్నార ఇక ఏపీలోనూ మరింత జోరుగా పందాలు నడుస్తున్నాయి. అక్కడ ఓవరాల్‌గా అసెంబ్లీలో ఏ పార్టీకి మెజార్టీ వస్తుందా? అనే దానిపై, కీలక నాయకులు బరిలో ఉన్న సీట్లపై, ముఖ్య నాయకుల మెజార్టీపై బెట్టింగ్‌లు హాట్ హాట్‌గా జరుగుతున్నాయి. సీఎం జగన్, విపక్ష నేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న స్థానాల్లో బెట్టింగ్ యమాజోరుగా సాగుతున్నది. మంగళగిరి సీటుపైనా బెట్టింగులు జరుగుతున్నాయి.

# గెలుపుపై ధీమాతో కాంగ్రెస్ పార్టీ



మొదటిపేజీ తరువాయి

నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. లోక్సభ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో ఉన్న జేడీఎస్, టీడీపీ, జేడీయూతోపాటు మరికొన్ని పార్టీలు బయటకు వస్తాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. బీజేపీ అధిపత్యాన్ని నితీశ్కుమార్, చంద్రబాబునాయుడు, కుమారస్వామితోపాటు తటస్థంగా ఉన్న పార్టీలు కూడా సహించవని లెక్కలు వేసుకుంటున్నారు. ఈ పార్టీలు కూటమి నుంచి బయటకు వచ్చి యూపీఏకు మద్దతు ఇస్తాయని అంచనా వేస్తుంన్నారు. ఇక బీజేపీతో ఉంటూ.. మరికొన్ని పార్టీలు కూడా ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీఏకు వెన్నుపోటు పొడుస్తారని కాంగ్రెస్ పార్టీ అంచనాలో ఉంది. ఇదే జరిగితే కేంద్రంలో ఇండియా కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటువుతుందని పేర్కొంటుంది. కాంగ్రెస్కు సొంతంగా 200 సీట్లు మిత్రపక్షాలు, కలిసి వచ్చే పార్టీలతో కలుపుకుని మరో వంద సీట్లు వస్తాయని భావిస్తోంది. మరి కాంగ్రెస్ అంచనాలే ఏమేరకు నిజమవుతాయో చూడాలి.

# ఫలితాల టెన్షన్.. నేతల ట్రిప్పులు



మొదటిపేజీ తరువాయి

వరకు నాలుగు దశలు పూర్తయ్యాయి. మిగతా మూడు దశలు కూడా పూర్తైన తర్వాత దేశవ్యాప్తంగా జూన్ 4 (మంగళవారం) ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. తెలంగాణలో లెక్కింపు కేంద్రాలలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 14 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేయనున్నారు. 500 పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో టేబుల్స్ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈవీఎంలతో పాటు 500 పోస్టల్ బ్యాలట్ ఓట్లకు ఒక టేబుల్ను అదనంగా ఏర్పాటు చేయనున్నారు. వివిధ ప్రాంతాల్లో పోలైన పోస్టల్ బ్యాలట్లను ఆయా నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికా రుల ఆధ్వర్యంలో భద్రపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా 44 కేంద్రాల్లో ఓట్లను లెక్కించనున్నారు. ఇప్పటికే స్ట్రాంగ్రూంల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలతోపాటు సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు ఎవరిని తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారో తెలియాలంటే మరో మూడు వారాలు ఆగాల్సిందే. లోక్సభ ఎన్నిక ల్లో ప్రజా తీర్పు ఏ విధంగా ఉండబోతుందనే టెన్షన్ నుంచి ఉపశమనం కోసం నేతలు జాలీగా ట్రిప్ల ప్లాన్ చేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ తెలియాలన్నా జూన్ 1వ తేదీ వరకు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రచార హడావుడి, మైకుల హోరు, రోడ్షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలతో హోరెత్తించిన ఫలితాలు వచ్చేలోపు కాస్త సేదతీరేందుకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా కొందరు విదేశాలకు వెళ్లేందుకు పయణమ వుతుంటే.. మరికొందరేమో స్వదేశంలోనే పర్యాటక ప్రాంతాలకు కనీసం రెండు, మూడు వారాల పాటు గడపాలని ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఒకటి రెండు వారాలపాటు తమను కలవడానికి కూడా ఎవరూ రావొద్దని ఆదేశిస్తున్నారు. మే 17 నుంచి ఐరోపా పర్యటనకు వెళ్లేందుకు ఏపీ ముఖ్యమంత్రి జగన్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే.

# డిగ్రీ కోర్సులకు పెరుగుతున్న డిమాండ్

వారికి మాత్రం బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఆనర్స్ డిగ్రీ ఇస్తారు. రెండేళ్ల క్రితం తొలిసారిగా పొలిటికల్ సైన్స్, ఆర్థికశాస్త్రంలో బీఏ ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టారు. నిజాం కళాశాల, కోఠి మహిళా కళాశాల, బేగంపేట మహిళా, సిటీ కళాశాలల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది. తాజాగా బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌కు కూడా ఆనర్స్‌ను విస్తరించారు. విద్యార్థులను డిగ్రీ కోర్సుల వైపు మళ్లించేందుకు దేశవ్యాప్తంగా కసరత్తు జరుగుతోంది. ఇందులోభాగంగా కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. మార్కెట్ అవసరాలకు అనువైన కోర్సులను తెస్తున్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియెట్ 2.95 లక్షల మంది పాసయ్యారు. రాష్ట్రంలో 1.10 లక్షల ఇంజనీరింగ్ సీట్లుండగా, వీటిలో ఏటా 90 వేల మంది వరకు చేరుతున్నారు. మిగతా వాళ్లంతా డిగ్రీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు, ఇంజనీరింగ్‌తో సమానమైన కంప్యూటర్ సైన్స్, డేటాసైన్స్ కోర్సులను ఉన్నత విద్యామండలి తెస్తోంది. ఈ ఏడాది నుంచి 11 డిగ్రీ కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్‌ను ఆనర్స్ కోర్సుగా అందిస్తున్నారు. అయితే



మొదటిపేజీ తరువాయి

ఈ ప్రయత్నాలు ఏమేరకు ఫలితాలిస్తాయన్నది వేచి చూడాలని, ఇది అనేక అంశాలపై ఆధారపడి ఉందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,073 డిగ్రీ కాలేజీలుండగా, 4,68,880 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటా వీటిలో సగం కూడా భర్తీ అవ్వడం లేదు. దీంతో గత ఏడాది 3,86,544కు సీట్లను కుదించారు. అయినా భర్తీ అయినవి 2,12,818 మాత్రమే. ఈ నేపథ్యంలో అధికారులు ఈసారి మరో 82,336 సీట్లకు కోత పెట్టారు. కొత్త కోర్సులు పెట్టుకుంటే తప్ప సీట్లకు అనుమతించలేమని ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్స్, డేటా సైన్స్ వంటి కోర్సులు కేవలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే ఎక్కువగా పెడుతున్నారు. హైదరాబాద్ వంటి నగర ప్రాంతాల్లో ఉండే కాలేజీలు కొత్త కోర్సులను పెడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీలు మాత్రం దీన్ని సాహసంగానే భావిస్తున్నాయి. కంప్యూటర్ కోర్సులు తెచ్చినా, అత్యధిక వేతనాలిచ్చి ఫ్యాకల్టీ సమకూర్చడం, మౌలిక వసతులు ఏర్పాటు చేయడం కష్టమనే ధోరణితో ఉన్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీల్లోని సీట్లు మిగిలిపోతున్నాయి. విద్యార్థులు కూడా ఇంటర్ తర్వాత రాజధాని బాట పడుతున్నారు. డిగ్రీతోపాటు ఉపాధి లభించే కొన్ని సాఫ్ట్‌వేర్ కోర్సులు నేర్చుకోవచ్చనే యోచనతో ఉన్నారు.

**– సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులు చాలా వరకూ డిగ్రీ తర్వాత ఏదో ఒక ఉపాధిని ఎంచుకుంటున్నారు. కరోనా తర్వాత ఈ పరిస్థితి స్పష్టంగా కన్పిస్తోంది.**

**– ఇంజనీరింగ్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో సులభంగా స్థిరపడొచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. దీంతో సీఎస్ఈ, ఇతర కంప్యూటర్ సైన్స్ కోర్సుల వైపు వెళ్తున్నారు. గత ఐదేళ్లలో 90 శాతం విద్యార్థుల కౌన్సెలింగ్ ఆప్షన్లు ఈవిధంగానే ఉన్నాయి.**

**– డిగ్రీలో కామర్స్ వైపు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. అకౌంటింగ్‌తోపాటు, కంప్యూటర్ కోర్సులూ దీనికి అనుసంధానమై ఉన్నాయి. దీంతో ప్రైవేటు సెక్టార్‌లో డిగ్రీ తర్వాత స్థిరపడే వీలుందని భావిస్తున్నారు. గత ఏడాది దోస్త్‌లో కూడా 37 శాతం మంది విద్యార్థులు కామర్స్‌ను ఎంచుకున్నారు.**

**– లైఫ్ సైన్స్‌కూ ఓ మోస్తరు డిమాండ్ పెరుగుతోంది. కార్పొరేట్ సెక్టార్‌లో ఉపాధికి అవకాశాలున్నాయుని విద్యార్థులు అంచనా వేస్తున్నారు. దీంతో 19 శాతం మంది లైఫ్ సైన్స్‌ను ఎంచుకుంటున్నారు. తర్వాత స్థానాల్లో ఆర్ట్స్, ఫిజికల్ సైన్స్ కోర్సులున్నాయి.**

# మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు

ప్రభాత సూర్యుడు : హైదరాబాద్ : తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరా బా ద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు, బుధ వారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురుగా లులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్ర లోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే వర్షాలు నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని.. ఈ నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ యా జిల్లా ఉన్నతాధికారులకు సూచించినట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# 5నెలల పసికందును పీక్కుతిన్న కుక్క..!



మొదటిపేజీ తరువాయి

కండలు పీక్కుతిన్నది. దీంతో బిడ్డను కోల్పోయామన్న బాధలో దత్తు అతని భార్య కలిసి పెంపుడు కుక్కపై దాడి చేసి చంపారు. సాయినాథ్ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చనిపోయిన బిడ్డను గుండెలకు హత్తుకుని రోదించిన తీరు అందర్నీ కంటతడి పెట్టించింది.

# మారని హైద్రాబాదీ ఓటర్

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ఎప్పటిలాగే గ్రామాల్లో కంటే రాజధాని నగరంలోనే పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. కంపెనీలు సెలవులు ప్రకటించినా.. అవగాహన కార్యక్రమాలు చేపట్టినా.. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేసినా హైదరాబాదీ ఓటర్ల తీరు మారలేదు. సెలవు రోజును ఇంటిలో గడపడానికే కేటాయించుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ స్థానంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా ఓటింగ్ శాతం నమోదైంది. హైదరాబాద్‌లో 1984 నుంచి ఎంఐఎం కుటుంబం లేదా ఎంఐఎం మద్దతున్న అభ్యర్థులు మాత్రమే గెలుస్తూ వస్తున్నారు. రెండు సార్లు చార్మినార్ ఎమ్మెల్యేగా గెలిచిన ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ.. ఆ తర్వాత 2004 నుంచి




వరుసగా నాలుగు సార్లు హైదరాబాద్ ఎంపీగా గెలిచారు. ఈ సిట్టింగ్ ఎంపీ మరోసారి హైదరాబాద్ నుంచి బరిలో దిగగా.. బీజేపీ నుంచి కొంపెల్లి మాధవీలత ఆయనపై పోటీ చేస్తున్నారు. ఈ సారి వీరి మధ్య పోటీ రసవత్తరంగా సాగుతుందని, ప్రచారమూ జోరుగా సాగడంతో పోలింగ్ శాతం పెరుగుతుందని చాలా మంది ఆశించారు. కానీ, ఈ సారి కూడా ఉదయం నుంచే హైదరాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ నత్తనడకన సాగింది. సాయంత్రం మూడు గంటలకు ఇక్కడ 29.47 శాతం పోలింగ్ నమోదైంది. మూడు గంటలకల్లా గ్రేటర్ స్థానాలు మినహాయిస్తే మరే చోటా 55 శాతానికి తక్కువగా పోలింగ్ నమోదు కాలేదు. పాతబస్తీలోని కొన్ని చోట్ల గడప గడపకు తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థనలు చేశారు. తలుపు తట్టి మరీ ఓటు వేయాలని విజ్ఞప్తులు చేశారు. గత పార్లమెంటు ఎన్నికల్లోనూ హైదరాబాద్ లోక్ సభ స్థానంలో పోలింగ్ శాతం తక్కువే నమోదైంది. చాలా సార్లు రాష్ట్రంలోని అత్యల్పంగా ఇక్కడే ఓటింగ్ నమోదవుతున్నది. గత 2019 లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తంగా 62.77 శాతం పోలింగ్ శాతం నమోదైతే.. హైదరాబాద్‌లోనే అత్యల్పంగా 44.84 శాతం రిపోర్ట్ అయింది. అప్పుడు గరిష్టంగా ఖమ్మంలో 75.3 శాతం నమోదైంది. అంతకుముందు 2014 లోక్ సభ ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో మొత్తంగా 74.34 శాతం పోలింగ్ నమోదవ్వగా.. హైదరాబాద్‌లో 53.30 శాతం నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చేవెళ్లలో 60.51 శాతం, మల్కాజ్‌గిరిలో 51.05 శాతం, సికింద్రాబాద్ 53.06 శాతం పోలింగ్ నమోదైంది. 2014లోనూ అత్యల్ప ఓటింగ్ గ్రేటర్ పరిధిలోని మల్కాజ్‌గిరిలో నమోదైంది. అప్పుడు ఓవరాల్‌గా ఏపీలో 74.34 శాతం పోలింగ్ నమోదైంది

# కాంగ్రెస్, బీజేపీపై మండిపడ్డ కేటీఆర్



ప్రభాత సూర్యుడు : రాజన్న సిరిసిల్ల : కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా ఒకటే అనుకుంటున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. రైతులు భగ్గున మండుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. పెట్రోల్, డిజీల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు.



# కేసీఆర్ కామెడీ పాలిటిక్స్



మొదటిపేజీ తరువాయి

సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి దారితీశాయి. పదవిలో ఉన్నప్పుడు తన వెనుక బలం, బలగం ఉన్నప్పుడు కేసీఆర్ ఏది చెప్పినా తలాడించారు. పదవి పోయాక కేసీఆర్ స్వరం మారిపోయింది. మరోవైపు పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొంది. ఈ సమంయలో కూడా కేసీఆర్ కామెడీ పాలిటిక్స్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. నరేంద్రమోదీతో పోల్చుకుని దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకున్నారు కేసీఆర్. గుజరాత్‌కు మూడు సార్లు ముఖ్యమంత్రి అయిన మోదీ.. తర్వాత దేశానికి ప్రధాని అయ్యారు. రెండు పర్యాయాలు సమర్థవంతంగా పనిచేశారు. ఆయనలాగానే తెలంగాణ మోడల్‌తో దేశ రాజకీయాల్లోకి రావాలని భావించారు. ప్రధాని పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఈమేరు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. పొత్తుల కోసం ప్రాంతీయ పార్టీల చుట్టూ తిరిగారు. కానీ కేసీఆర్‌ను ఎవరూ నమ్మలేదు. దీంతో సొంతంగా రాజకీయాలు చేస్తానని బీఆర్ఎస్ విస్తరణ చేపట్టారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్‌లోని నేతలకు డబ్బులు ఇచ్చి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. అయితే పార్లమెంటు ఎన్నికలకు ఆరు నెలల ముందు వచ్చిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ బొక్కబోర్లా పడింది. తెలంగాణ ప్రజలు ఓటుతో కొట్టిన దెబ్బకు కారు షెడ్డుకు పోయింది. ఈ క్రమంలో పార్టీలో ఇన్నాళ్లూ పదవులు అనుభవించిన నేతలు బీఆర్ఎస్‌ను వీడుతున్నారు. ఇప్పటికే చాలా మంది అధికార కాంగ్రెస్‌లో చేరారు. దీంతో పార్టీ ఉనికే ప్రశ్నార్థకమైంది. ఈ తరుణంలో వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో పరువు కోపం పాకులాడుతున్నారు గులాబీ లీడర్లు. కనసీ స్థానాలు గెలవాలని చమటోడ్చారు. పార్టీ ఓడిపోయి.. ఉనికే ప్రశ్నార్థకంగా మారిన తరుణంలోనూ కేసీఆర్‌కు ప్రధాని పదవిపై ఆశ తగ్గలేదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీలతో కూటమి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అవసరమైతే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని, కుదిరితే ప్రధాని పదవి కూడా చేపడతానని ప్రకటించారు. ఇప్పుడు ఇదే అందరికీ కామెడీగా అనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలుస్తారో చెప్పలేని స్థితిలో ఉన్న గులాబీ బాస్.. ఎన్నికల తర్వాత మాత్రం జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని అనడం, ప్రధాని అవుతానని వ్యాఖ్యానించడం చూసి అందరూ నవ్వుకుంటున్నారు. ఉట్టికి ఎగరలేనమ్మ.. ఆకాశానికి ఎగురుతానందట అన్న చందంగా కేసీఆర్ మాటలు ఉన్నాయని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై తెలంగాణ ప్రజలకు ఉన్న కోపం ఇంకా తగ్గలేదు. ఓడిపోయినా అహంకార పూరిత మాటలు మానడం లేదు. దీంతో కేసీఆర్‌ను ఇంకా గట్టిదెబ్బ కొట్టాలన్న భావనలో తెలంగాణ ప్రజలు ఉన్నారు. ఈ తరుణంలో పార్టీని కాపాడుకోవాల్సింది పోయి.. ప్రధాని అవుతాను.. చంక్రం తిప్పుతాను అని అన డం ద్వారా కేసీఆర్ తన స్థాయిని దిగజార్చుకున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో కారు స్టీరింగే తిప్పలేని కేసీఆర్.. జాతీయ రాజకీయాల్లో ఏం చక్రం తిప్పుతారు అని ప్రశ్నిస్తున్నారు.

# 12 నుంచి 14 సీట్లు గెలుస్తాం

జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మదన్యమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందన్నారు. రాహుల్ పోరాటాల ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అన్ని బావజాలలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి చూశాయని మండిపడ్డారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గ చూపారని పేర్కొన్నారు.

# అలాంటి ఛాన్స్ వస్తే వదులుకోను..

**ప్రభాత సూర్యుడు, సినిమా :** టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ శ్రీ లీల ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతోంది. ఇక తెలుగు జనాలకి ఈమె గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈమె చేస్తున్న సినిమాలను వరుసగా ఫ్లాప్ అవుతున్నప్పటికీ ఈమె క్రేజ్ మాత్రం అసలు తగ్గడం లేదు.ఇక అంతలా శ్రీ లీలా తన అందాలతో అందరినీ ఆకట్టుకుంటూ ఉంటుంది. అయితే తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్ లో మూడు సినిమాలను చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అన్న వార్తలు జోరుగా వినబడుతున్నాయి. టీ నేపథ్యంలోని శ్రీ లీలకి సంబంధించిన పలు వార్తలు సోషల్ మీడియాలో తెగ వినబడుతున్నాయి. అదేంటంటే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీనిలా మాట్లాడుతూ.. తన గురించి అభిమానులకు తెలియని ఎన్నో విషయాలను వెల్లడించింది. అంతేకాదు కొన్ని క్యారెక్టర్స్ వస్తే అసలు మిస్ చేసుకుని అంటూ కూడా షాకింగ్ కామెంట్స్ చేసింది .అయితే ఆ ఇంటర్వ్యూలో భాగంగా శ్రీ లీలా మాట్లాడుతూ మా ఇంటి వాతావరణం ప్రభావము లేకపోతే స్కూల్ రోజుల్లో పెద్దయ్యాక డాక్టర్ కావాలి అని నేను గట్టిగా నిర్ణయించుకున్న సందర్భమో నాకు తెలియదు కానీ నా చదువు మాత్రం ఎక్కువగా డాక్టర్ అవ్వాలి అన్న దాని పైనే పడింది.



# భారీ సెట్‌లో వీర ధీర శూరన్

**ప్రభాత సూర్యుడు, సినిమా :** భారీ సెట్‌లో వీర ధీర శూరన్విక్రమ్ హీరోగా హెచ్.ఆర్. పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వంలో రియా శిబు నిర్మిస్తున్న చిత్రం 'వీర ధీర శూరన్'. విక్రమ్ 62వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. రీసెంట్‌గా విడుదలైన టైటిల్, టీజర్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. తెన్ కాశీలో భారీ సెట్ వేసి సినిమాను పూర్తి చేస్తున్నారు మేకర్స్. ఇప్పటి వరకు చేయనటు వంటి డిఫరెంట్ రోల్‌లో విక్రమ్ అలరించబోతున్నారు. ఆయన లుక్ మాస్, రగ్డ్‌గా ఉంది. సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి అంచనాలు పెరుగుతున్నాయి. సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా!. అని అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో కాళి పాత్రలో విక్రమ్ అందరినీ మెప్పించడానికి రెడీ అవుతున్నారు. విక్రమ్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధికీతో పాటు ఎస్.జె.సూర్య, దుసరా విజయన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.




# ముంబై షిఫ్ట్ అవుతున్న మహానటి...

**ప్రభాత సూర్యుడు, సినిమా :** కీర్తిసురేష్ చూడబోతుంటే బాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యేలా ఉంది. పూజా, రకుల్, తమన్నా దారిలోనే వెళ్లేలా ఉంది. తాజాగా సూపర్ స్టార్‌తో నటించేఆఫర్అందుకుందట.కీర్తిసురేష్ తెలుగులో మహానటిలా వెలిగిపోయింది. ఆమె ఒక్కసారిగా పీక్ స్టేజ్‌కి వెళ్లింది. ఏకంగా ఉత్తమ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. అంతే ఈ అమ్మడికి సక్సెస్ దూరమయ్యాయి. మహానటి తర్వాత రకరకాల ప్రయోగాలు చేసింది కీర్తిసురేష్. కానీ ఏది వర్కౌట్ కావడం లేదు.మహానటి చిత్రం తర్వాత నేటితరం సావిత్రి అంటే ఇలానే ఉంటుందేమో అనుకునేలా నటించి మెప్పించింది కీర్తిసురేష్. ఆ తర్వాత లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు చేసింది. కానీ సక్సెస్ దక్కలేదు. సర్కారు వారి పాట వంటి కమర్షియల్ చిత్రం చేసింది కానీ సక్సెస్ రాలేదు.దసరా- వంటి రస్టిక్ మూవీతో హిట్ అందుకుంది. ఇక ఆ తర్వాత కీర్తిసురేష్‌కి తెలుగులో ఆఫర్లు క్యూకడతాయని, బిజీ అవుతుందని భావించారు. మళ్లీ పుంజుకున్నట్టే అని భావించారు. కానీ నో ఆఫర్స్. ఆమె ఒప్పుకోవడం లేదా? సినిమాలు రావడం లేదా తెలియదుగానీ కీర్తికి తెలుగులో సినిమాలు లేకపోవడం గమనార్హం.ప్రస్తుతం తమిళంలో బిజీగా ఉంది కీర్తిసురేష్. అక్కడ మూడు సినిమాలు చేస్తుంది. రఘుతాత, రివాల్వర్ రీటా, కన్నివేడి వంటి విభిన్నమైన సినిమాలు చేస్తుంది. ఇందులో కొన్నింటిలో తనే మెయిన్ లీడ్ కాగా, మరికొన్ని కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలుండటం విశేషం. ఇదిలా ఉంటే కీర్తిసురేష్ బాలీవుడ్‌కి షిఫ్ట్ అవుతుంది. ఇప్పటికే కీర్తి వరుణ్ ధావన్‌తో బేబీ జాన్ చిత్రంలో నటిస్తుంది.



# రక్షణ కోసం రంగంలోకి..



**ప్రభాత సూర్యుడు, సినిమా :** రక్షణ కోసం రంగంలోకి.. 'ఆర్ఎక్స్100', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న సినిమా 'రక్షణ'. రోషన్, మానస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో పాయల్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో మెప్పించబోతున్నారు. ఈ మూవీ శరవేగంగా రూపొందుతోంది. హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇప్పటి వరకు పాయల్ రాజ్‌పుత్ చేసిన సినిమాలకు ఇది పూర్తి భిన్నమైన సినిమా. సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఆసాంతం కట్టిపడేయనున్న ఈ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ గురించి దర్శక, నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మాట్లాడుతూ, "రక్షణ ఓ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామా. పాయల్ రాజ్‌పుత్‌ను సరికొత్త కోణంలో చూపించే సినిమా. నటిగా ఆమెకు మంచి ఇమేజ్‌ను తీసుకొస్తుంది. ఒక పోలీస్ ఆఫీసర్ జీవితంలో జరిగిన సంఘటన స్ఫూర్తితో రాసిన కథతో సినిమా రూపొందింది. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి.

# హరోం హర రిలీజ్‌కి రెడీ

**ప్రభాత సూర్యుడు, సినిమా :** హరోం హర రిలీజ్‌కి రెడీహీరో సుధీర్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ 'హరోం హర' మేకర్స్ 'మురుగడి మాయ' అనే కొత్త పాటను విడుదల చేశారు. టైటిల్ సూచించినట్లుగా, ప్రపంచంలో జరిగే ప్రతిచర్యకు కారణమైన మురుగన్ శక్తిని ఈ పాట నిర్వచిస్తుంది. చైతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ మెస్మరైజింగ్ నెంబర్ సుధీర్ బాబు, సునీల్ స్నేహాన్ని చూపుతుంది. రఘు కుంచె ఈ పాటను అద్భుతంగా పాడారు. భరద్వాజ పాత్రుడు కుప్పం యాసలో ఆకట్టుకునే లిరిక్స్ రాశారు. ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో 1989లో జరిగిన ఈ పీరియాడికల్ ఫిల్మ్‌లో మాళవిక శర్మ కథానాయికగా

